జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 12 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5

## ఐఈడి పేలి ఇద్దరు సైనికులకు గాయాలు



**చర్ల, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ దంతేవాడ జిల్లాలోని బార్సూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నక్సలైట్లు మరోసారి ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. సత్ధర్ మాల్వాహి మధ్య జరిగిన ఈ పేలుడులో సిఆర్ పిఎఫ్ 195 బెటాలియన్ కు చెందిన ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ సైనికులలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. దంతేవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ ఈ సంఘటనను ధృవీకరించారు. గాయపడిన సైనికులను వెంటనే జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు, అక్కడ ప్రథమ చికిత్స తర్వాత, గాయపడిన సైనికులిద్దరినీ రాయ్ పూర్ కు హెలికాప్టర్ ద్వారా తరలించి రిఫర్ చేస్తున్నారు. సీనియర్ పోలీసులు

మిగతా 2 లో...

- గరియాబంద్ లో ఎన్కౌంటర్
- పదిమంది మావోయిస్టులు మృతి
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడెమ్ బాలకృష్ణ మృతి
- మోడెమ్ బాలకృష్ణ పై కోటి రూపాయల రివార్డ్
- ఆయుధాలు స్వాధీనం
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



# దండకారణ్యంలో... గర్జించిన తుపాకులు

**చర్ల, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్లోని గరియాబంద్ జిల్లా లోని మెయిన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో గురువారం భద్రతా దళాలు నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి ఈ ఎన్కౌంటర్ లో పది మంది నక్సలైట్లు మరణించినట్లు సమాచారం.మృతి చెందిన నక్సలైట్లలో నక్సల్ కమాండర్ మనోజ్ అలియాస్ మోడెమ్, బాల్కృష్ణ అలియాస్ భాస్కర్ మరియు ఒరిస్సా రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్ జెడ్ సి ఏం ప్రమోద్ అలియాస్ పాండు కూడా ఈ ఎన్కౌంటర్ లో మరణించినట్లు సమాచారం . పోలీసులు, నక్సలైట్ల మధ్య అడపాదడపా కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి .రాయ్పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా మాట్లాడుతూ, ఎస్టిఎఫ్, కోబ్రా, రాష్ట్ర పోలీసు బలగాలు సంయుక్తంగా నక్సల్ వ్యతిరేక ఆపరేషన్కు దిగాయని అన్నారు. ఈ సమయంలో భద్రతా బలగాలు అడవిలో నక్సలైట్లను ఎదుర్కొన్నారు అని రెండు వైపుల నుండి కాల్పులు ప్రారంభమయ్యాయి అని ఇప్పటివరకు, ఈ ఎన్కౌంటర్లో పది మంది నక్సలైట్లు హతమయ్యారు అని అన్నారు . ఈ ఏడాది గరియాబంద్ ప్రాంతంలో నక్సలైట్లపై జరిగిన రెండవ ప్రధాన విజయం ఇది అని పోలీసులు తెలిపారు. జనవరిలో 80 గంటల పాటు జరిగిన ఆపరేషన్లో 16 మంది నక్సలైట్లు మృతి చెందారు . వారిపై మొత్తం మూడు కోట్ల రూపాయలకు పైగా రివార్డు ప్రకటించారు. ఆ సమయంలో మృతి చెందిన నక్సలైట్లలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి కూడా ఉన్నారు, వీరిపై 90 లక్షల రివార్డు ప్రకటించబడింది. దీనితో పాటు, డివిజన్ కమిటీ చీఫ్ సత్యం గవాడే

మిగతా 2 లో...



## ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి

- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం ... ఎమ్మెల్యే జారే
- మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 11, ప్రజాజ్యోతి:** అభివృద్ధిని ప్రజలు కోరుకున్న విధంగా చేసుకుంటూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారే పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2.76 కోట్లు, 178చెక్కులు ప్రజలకు అందుతున్నాయన్నారు. రూ. 13.81 కోట్ల రూపాయలతో బీటీ రోడ్లు నిర్మించనున్నమని, ఇటీవల వర్షాలకు పంట పొలాలకు వెళ్లే రోడ్లు దెబ్బతినడంతో ప్రత్యేకంగా రూ.3 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. బచ్చువారిగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రం, నారంవారి గూడెం గ్రామంలో పాఠశాల ప్రహరీ నిర్మాణాలకు నిధులు కేటాయించామన్నారు. మున్సిపాలిటీ భవన నిర్మాణానికి

మిగతా 2 లో...

## 17 మంది మావోయిస్టులు లొంగుబాటు



**చర్ల, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ నారాయణపూర్ జిల్లాలో భద్రతా దళాల నిరంతర ఒత్తిడి ప్రచారం యొక్క ప్రభావం బస్తర్ లో మరోసారి కనిపించింది. మంగళవారం జనతా సర్కార్ సభ్యుడు, పంచాయతీ మిలిషియా డిప్యూటీ కమాండర్, పంచాయతీ సర్కార్ సభ్యుడు జస్టిస్ బ్రాంచ్ అధ్యక్షుడు సహా 17 మంది నక్సలైట్లు నారాయణపూర్ జిల్లాలోని

మిగతా 2 లో...

## అడవులు వనరులు కాదు, భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు

### కలెక్టర్ జితేష్ వి.పాటిల్

- ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ
- కొత్తగూడెంలో అటవీ అమర వీరుల సంస్మరణ ర్యాలీ
- అమరుల త్యాగం మనకు స్ఫూర్తి
- అడవులను రక్షించడం అంటే భవిష్యత్ తరాల ప్రాణాలను రక్షించడం
- వన్యప్రాణి సంరక్షణ పర్యావరణ సమతౌల్యానికి అత్యవసరం
- ప్రతి పౌరుడు అటవీ సంరక్షణలో భాగస్వామి కావాలి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో, అడవులను కాపాడుతూ తమ ప్రాణాలను ధారపోసిన ధైర్యవంతులైన అటవీ అమరవీరులను స్మరించుకుంటూ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అటవీ అధికారి కిష్ట గౌడ్ (ఐఎఫ్ఎస్) నేతృత్వంలో,



మిగతా 2 లో...

## ఐఈడి పేలి ఇద్దరు సైనికులకు గాయాలు

(మొదటి పేజీ తరువాయి...)

సిఆర్ పిఎఫ్ అధికారులు సంఘటనా స్థలంలో ఉన్నారు .ఆ ప్రాంతంలో శోధన ఆపరేషన్ ముమ్మరం చేస్తున్నారు . గురువారం మాలేవాహి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో, సిఆర్ పిఎఫ్ 195 బెటాలియన్ ప్రధాన కార్యాలయం నుండి సత్ధర్ మాలేవాహి మధ్య నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కింద మందుపాతర నిర్మూలన కార్యకలాపాల కోసం బయలుదేరింది.ఇంతలో, ఉదయం 10:30 గంటల ప్రాంతంలో, సత్ధర్ వంతెనకు 800 మీటర్ల ముందు నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐ ఈ డి ని తాకడంతో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. వారిని తక్షణ ప్రథమ చికిత్స కోసం దంతెవాడ జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. గాయపడిన వారి పేర్లు ఇన్స్పెక్టర్ దివాన్ సింగ్ గుర్జార్, కానిస్టేబుల్ ఆలం మునేష్ మెరుగైన చికిత్స కోసం సైనికులను విమానంలో రాయ్ పూర్ ఉన్నత కేంద్రానికి తరలించారు.

## 17 మంది మావోయిస్టులు లొంగుబాటు



(మొదటి పేజీ తరువాయి...)

ఎస్పీ రాబిన్సన్ గుడియా ముందు లొంగిపోయారు. లంక దుంగా వంటి తీవ్ర నక్సల్ ప్రభావిత ప్రాంతాల నుండి చురుకైన మావోయిస్టులు నక్సల్ హింస మార్గాన్ని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారు. లొంగిపోయిన నక్సలైట్లకు ప్రయోజనం కింద 17 మంది నక్సలైట్లకు ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ. 50,000 చెక్కు అందజేశారు. ఛత్తీస్ గఢ్ ప్రభుత్వ నక్సల్ నిర్మూలన విధానం కింద అన్ని సౌకర్యాలు కల్పించబడతాయి అని అబుజ్మద్ స్థానికులను నక్సల్ భావజాలం నుండి రక్షించి, వారిని అభివృద్ధి ప్రధాన స్రవంతి లోకి చేర్చడమే మా లక్ష్యమని ఎస్పీ నారాయణ్ పూర్ రాబిన్సన్ గుడియా అన్నారు. 2025 వరకు జిల్లాలో 164 మంది నక్సలైట్లు లొంగిపోయారు అని అన్నారు .ఎస్పీ నారాయణపూర్ శ్రీ రాబిన్సన్ గురియా (ఐ పీ ఎస్ ) మాట్లాడుతూ అబుజ్మద్ దుర్భరమైన అడవులలో క్లిష్ట భౌగోళిక పరిస్థితులలో నివసిస్తున్న వారిని నక్సలైట్ భావజాలం నుండి మావోయిస్టు సూత్రాల ఆకర్షణ నుండి బయటకు తీసుకురావడం మా ప్రధాన లక్ష్యం అని తద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధి శాంతి నెలకొల్పబడుతుంది అని బయటి వ్యక్తుల తప్పుదారి పట్టించే చర్చలు భావజాలాన్ని విడిచిపెట్టి ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానాన్ని స్వీకరించి జన జీవన స్రవంతిలో చేరాలని ఆయుధాలను నక్సలిజం భావజాలాన్ని పూర్తిగా విడిచిపెట్టాలని మేము నక్సలైట్ సోదరులు సోదరీమణులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము అని ఇప్పుడు మాడ్ ను వారి స్థానికులకు అప్పగించాల్సిన సమయం ఆసన్నమైంది అని అక్కడ వారు భయం లేకుండా సాధారణ జీవితాన్ని గడపవచ్చు అని అన్నారు . 2025 సంవత్సరంలో, మావోయిస్టు సంస్థల అగ్ర నాయకత్వం భద్రతా దళాలచే తీవ్రంగా దెబ్బతిందని ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సుందర్ రాజ్ పి. (ఐపిఎస్) అన్నారు. నిషేధించబడిన చట్టవిరుద్ధమైన సిపిఐ మావోయిస్టు సంస్థకు ఇప్పుడు హింసను విడిచిపెట్టి లొంగిపోవడం తప్ప వేరే మార్గం లేదు. అందువల్ల మావోయిస్టు సంస్థ వెంటనే హింసాత్మక కార్యకలాపాలను విడిచిపెట్టి జన జీవనం స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు .

## దండకారణ్యంలో గర్జించిన తుపాకులు

(మొదటి పేజీ తరువాయి...)



| 11. | Modem Bala krishna @ Manoj @ Balanna @ B.K. @ Ramachandar @ Bhaskar @ Rajendra @ Golkonda Rajender @ Chinni @ Miru (New name) S/o Venkataiah, Age 59 yrs./2023, R/o Madikonda Block Ghanpur, Dist Warangal (Telangana State). | |
|---|---|---|
| Central Committee Member | AK-47<br>OSC Member<br>CRB Member<br>(Odisha State Committee)<br>(Active in Odisha & CG Border) | |

కూడా పోలీసు చర్యలో మరణించారు. వర్గాల సమాచారం ప్రకారం బాలకృష్ణ చాలా కాలం పాటు ధమ్తారి, గరియాబంద్ మరియు నువాపాడ డివిజన్లలో చురుగ్గా పనిచేశాడు నక్సలైట్ల వ్యూహాన్ని రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు అని అతనిపై కోటి రూపాయల రివార్డ్ ఉన్నదని అన్నారు . భద్రతా దళాలు అతని కార్యకలాపాల గురించి నిరంతరం సమాచారం పొందుతున్నాయి అని దీని ఆధారంగా, ఈ ఆపరేషన్ ప్రారంభించబడింది అని అడవిలో ఇంకా శోధన ఆపరేషన్ కొనసాగుతోంది అని మిగిలిన నక్సలైట్లు తప్పించుకోకుండా భద్రతా దళాలు సంఘటన స్థలంలో మోహరించబడ్డాయి అని ఎన్కౌంటర్ ముగిసిన తర్వాత, మొత్తం ప్రాంతంలో సమగ్ర శోధన నిర్వహించబడుతుందని అధికారులు చెబుతున్నారు.

# గుంతల రోడ్ల తో గాలిలో కలుస్తున్నా ప్రాణాలు

**రోడ్డు పై గుంతలను పుడిపించమని బైఠాయించిన**

- **బారసా యువజన నాయకుడు గద్దల రామకృష్ణ...**



**అశ్వాపురం, సెప్టెంబర్ 11,ప్రజాజ్యోతి:** మండలం లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాగులు, కాలువలు పొంగి ప్రధాన రహదారి పై రావడం తో రోడ్లు గుంతల పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు గుంతల మైయం అవడం తో ద్విచక్ర వాహన దారులు గుంతల్లో పడి గాయాలకు గురవుతూ...ప్రాణాలు పోతున్నాయి అలాగే రోడ్డు వెంట పాదాచారులు నడవ లేని పరిస్థితి ఏర్పడింది. ఎంతో రద్దీగా ఉండే ఈ రోడ్డు పై ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపు లేనితనం, రోడ్డు ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది ..ఎంతో రద్దీగా ఉండే ఈ రోడ్డు పై ఏర్పడిన గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ రోడ్డుపై ఉన్న గుంతల్లో కూర్చొని నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు.

## న్యాయ సేవాధికార ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య శిబిరం

**కొత్తగూడెం సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి ):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగ బాబు క్యాంప్, కొత్తగూడెం లో ఉన్న భవిత సెంటర్ లో మూగ,చెవిటి పిల్లలకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏం. రాజేందర్ మాట్లాడుతు వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు.దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని తెలిపారు. అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగ న్యాయమూర్తి తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా చూడాలని, అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు.



ముగ్గురు బదిరి పిల్లలకు వినికిడి పరికరం ను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయంతో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇ . ఎన్. టీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీన్, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో డిఎంఎం హెచ్ జయలక్ష్మి , డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన, ఎంఈఓ బాలాజీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, భవిత సెంటర్ సిబ్బంది, స్టాఫ్ నర్స్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి



(మొదటి పేజీ తరువాయి...)

రూ.7 కోట్లు దొంతుకుంట చెరువు ఆధునీకరణకు రూ.5కోట్లు నూతనంగా మార్కెట్ నిర్మించేందుకు రూ.2 కోట్లు ప్రతిపాదనలు సిద్ధం చేశామని నిధులు కేటాయిస్తామన్నారు. మున్సిపాలిటీ అయినందున మరో 150 నుంచి 200 వరకు ఇందిరమ్మ ఇల్లు రానున్నాయన్నారు. అత్యవసర సర్జరీ నిమిత్తం పట్టణానికి చెందిన పసుపులేటి నాగేశ్వరమ్మకు రూ.1.50 లక్షలు ఎల్ఓసి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, వేముల భారతి, మిండా హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## అడవులు వనరులు కాదు, భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)



కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ, సెంట్రల్ పార్క్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా వివిధ అటవీ శాఖ నుండి దాదాపు 500 మంది అటవీ సిబ్బంది పాల్గొని, ప్రజలకు అటవీ సంరక్షణ, వన్యప్రాణి రక్షణ ప్రాముఖ్యతను తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గతంలో గుత్తి కోయల దాడిలో మరణించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాస్ విగ్రహానికి కలెక్టర్, ఎస్పీ అటవీ సిబ్బందికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సెంట్రల్ పార్క్ లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ, ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ..అటవీ అమరవీరులు తమ ప్రాణాలను అర్పించడం ద్వారా మనకు గొప్ప బాధ్యత మిగిల్చారు. అడవులు కేవలం వనరులు కాదు, భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు. వారిని స్మరించుకోవడం ఘనత, వారి కలలను నెరవేర్చడం సమాజం బాధ్యత అన్నారు. అటవీ సిబ్బంది ప్రతిరోజూ ప్రమాదాలను ఎదుర్కొంటూ అడవులను కాపాడుతున్నారు. మాఫియా, వేటగాళ్లను అడ్డుకోవడంలో వీరు చూపుతున్న ధైర్యం అద్భుతం. పోలీస్ విభాగం ఎల్లప్పుడూ అటవీ సిబ్బందికి తోడుగా ఉంటుంది అని అన్నారు.అటవీ అమరవీరుల దినోత్సవం కేవలం స్మరణ కాదు, మనకు కొత్త ఉత్సాహం అని సహచరులు అడవులను రక్షించడానికి ప్రాణాలు అర్పించారు. వారి త్యాగం మనకు మార్గదర్శకం అన్నారు.ఈ కార్యక్రమంలో యు. కోటేశ్వరరావు, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, కొత్తగూడెం, కరుణాకర చారి, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, ఇల్లందు, బి. బాబు, (డివైస్ సీఎం ), ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ , కిన్నెరసాని, కె.దామోదర్ రెడ్డి(డివైస్ సీఎం) , ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, పాల్వంచ, ఎం.డి. మక్సుద్దీన్ ,(ఏసీఎఫ్)ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, మణుగూరు, సుజాత, (ఏసీఎఫ్) ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు తెగించి నీళ్లలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ పునరుద్ధరణ

- విద్యుత్ సిబ్బంది సాహసాన్ని అభినందించిన ఎస్.ఈ, ఏఈ మండల ప్రజలు
- 15 అడుగుల నీటి లోతులో ఉన్న విద్యుత్ స్తంభంపై మరమత్తులు





**చంద్రుగొండ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు ప్రాజెక్టులో చంద్రుగొండ సెక్షన్ 1 చంద్రుగొండ ఎస్ఎస్ మరియు మద్దుకూరు ఎస్ఎస్ మధ్య 33 కేవీ స్టాండ్ బై ఫీడర్‌లో ఇన్సులేటర్ విఫలమైంది. దీంతో మండలంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికే అధిక వర్షాలతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండు కుండ గా మారింది. దీంతో విద్యుత్ స్తంభం 15 అడుగుల మేర నీటితో నిండి పోయింది. అయినా కూడా తమ ఆపదను లెక్క చేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది సాహసాన్ని ప్రదర్శించి 15 అడుగుల నీటిలో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించారు. ప్రమాదం అని తెలిసినా కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకూడదన్న సంకల్పంతో సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి, లైన్ మెన్ సతీష్, లైన్ ఇన్స్పెక్టర్ తులసీరామ్, అసిస్టెంట్ లైన్మెన్ జీవన్, హెల్పర్స్ ప్రసాద్, తన్వీర్, సహా ఇతర సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రాజెక్టులో ఈదుకుంటూ స్తంభం వద్దకు చేరుకున్నారు. కరెంటు స్తంభంపైకి ఎక్కి మరమ్మతులు పూర్తి చేసారు. సిబ్బంది చేసిన సాహసానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.సి మహేందర్, ఏఈ ఎంఎల్ నర్సింహా రావు, ఇతర అధికారులు, స్థానిక మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యుత్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# వాహన తనిఖీలు చేపట్టిన ఎస్సై సురేష్



**పినపాక, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** పినపాక మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో ఏడూళ్ల బయ్యారం ఎస్ ఐ సురేష్ గురువారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు.వాహన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై ఫైన్ లు విధించారు. వాహనదారులతో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపి మీ కుటుంబాలకు దూరం కావద్దని వద్దని సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని త్రిబుల్ రైడ్ చేయకూడదని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# నకిలీ మద్యం కేసులో కార్యదర్శి సస్పెన్షన్



**టేకులపల్లి, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:** నకిలీ మద్యం దందాలో ఇటీవల మహబూబాబాద్‌లో పట్టుబడిన తడకలపూడి పంచాయతీ కార్యదర్శి గోపాలకృష్ణపై అధికారిక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ వ్యవహారంపై టేకులపల్లి మండల ఉన్నతాధికారులు సిద్ధం చేసిన నివేదికను ఆధారంగా తీసుకుని, జిల్లా కలెక్టర్ ఈ నెల 4వ తేదీన గోపాలకృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ సస్పెన్షన్ ఆదేశాలు అధికారికంగా వెలుగులోకి రాకపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. అధికారులు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం వెనుక కారణాలేంటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "గోపాలకృష్ణపై ఉన్నతాధికారులు ఎందుకు ఈంత మమకారం చూపుతున్నారు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికే నకిలీ మద్యం తయారీ, సరఫరా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోన్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ఈ రకమైన అక్రమాలకు పాల్పడటం మరింత ఆందోళన కలిగించే విషయం అని స్థానికులు భావిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పంచాయతీ వ్యవస్థ నడపాల్సిన బాధ్యత కలిగిన కార్యదర్శి అక్రమాలకు పాల్పడటం విశ్వాసానికి ద్రోహమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ఘటనతో అధికార యంత్రాంగంపై ప్రజల్లో అవిశ్వాసం పెరిగే ప్రమాదం ఉందని పంచాయతీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. "చట్టం ముందు ఎవరైనా సమానమే. ప్రజా ప్రతినిధులు కాని, ఉద్యోగులు కాని తప్పు చేస్తే కఠినంగా శిక్షించాలి" అని స్థానికులు కోరుతున్నారు.

# డ్రోన్- డ్రోన్ పైలెట్ రంగం ఉపాధి అవకాశాలు

- డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** మారుతున్న సాంకేతిక పరిస్థితుల్లో భాగంగా డ్రోన్ వినియోగం అన్ని రంగాల్లో విస్తరిస్తున్న పరిస్థితుల్లో, ఆ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ అన్నారు. కళాశాల లైఫ్ సైన్స్, కంప్యూటర్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో డ్రోన్– డ్రోన్ పైలెట్ రంగం ఉపాధి అవకాశాలు అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిమోట్ పైలెట్, ఐవా ఆగ్రో ఇన్నోవేటివ్స్ డైరెక్టర్ ఎం సాయి కిరణ్ రిసోర్స్ పర్సన్ గా పాల్గొని విద్యార్థులకు డ్రోన్ల వినియోగం, పైలెట్ రంగంలో ఉపాధి అవకాశాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. మానవ ప్రవేశం లేని ప్రాంతాల్లోకి కూడా డ్రోన్లు ప్రవేశించగలుగుతుందని, వ్యవసాయం, పారిశ్రామిక రంగం, నిర్మాణరంగం, ఎంటర్టైన్మెంట్, పబ్లిక్ సేఫ్టీ, జాతీయ విపత్తులు, స్ప్రెయింగ్ కెమికల్స్, సీడ్స్ బ్రాడ్కాస్టింగ్ రంగాల్లో విస్తరించిందని వివరించారు. కళాశాల ఆవరణంలో డ్రోన్ పనితీరును విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హవీలా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏ శ్రీను, అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, అధ్యాపకులు డాక్టర్ రాఘ సుమ, డాక్టర్ నాగ సమీరా, డాక్టర్.కపిల భారతి, డాక్టర్ కిరణ్ కుమార్, సుధాకర్ రావు, ఇతర అధ్యాపకేతర బృందం, డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , సెప్టెంబరు 11,ప్రజాజ్యోతి :** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యబలిహరణం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా క్రీడల సందడి




**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి ;** సింగరేణి వ్యాప్తంగా క్రీడల ఉత్సవం ప్రారంభం కానుంది. 2025–26 సంవత్సరానికి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ & జిఏ) ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో విభాగాల మధ్య క్రీడలు ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కార్పొరేట్ ఏరియాలో సెప్టెంబర్ 12న ఫుట్ బాల్ పోటీలతో క్రీడలు ప్రారంభమై, సెప్టెంబర్ 28న సాంస్కృతిక కార్యక్రమాలతో ముగియనున్నాయి. ప్రకాశం స్టేడియం, సి ఇ ఆర్, కే సి ఓ ఎ క్లబ్ వేదికలుగా సిద్ధమవుతున్నాయి. ఇతర ఏరియాల్లో కూడా స్థానిక క్రీడా మైదానాలు, క్లబ్ భవనాలు వేదికలుగా నిలుస్తున్నాయి. ఈ పోటిలకు గాను క్రీడల సమన్వయానికి అధ్యక్షుడిగా జి.వి.కిరణ్ కుమార్ (జిఎం, పర్సనల్ వెల్ఫేర్ & సిఎస్ఆర్ ), ఉపాధ్యక్షుడిగా ఏ.జె. మురళీధర్ రావు (ఎజిఎం, ఈఈ సెల్), చీఫ్ కోఆర్డినేటర్ గా కేస్నా నారాయణ రావు (డిజిఎం, పర్సనల్ వెల్ఫేర్) నియమించబడ్డారు. గౌరవ కార్యదర్శిగా కె. సునీల్ కుమార్ (డిప్యూటి మేనేజర్, సిబ్బంది విభా గం), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.సి. పాస్నెట్ (అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్), కోఆర్డినేటరుగా పి. నితిన్ కుమార్ వర్క్ షాప్ ఉద్యోగి సహాయకుడిగా ఉ న్నారు. అలాగే, మొత్తం క్రీడల పోటీలకు విభాగాల వారీగా నాయకులను నిర్ణ యించగా, మహిళా ప్రతినిధిగా హరతి (స్టాఫ్ నర్స్ , ప్రధాన ఆసుపత్రి ) బాధ్యతలు చేపట్టారు

**లక్ష్యం..** సింగరేణి వ్యాప్తంగా విస్తరించి ఉన్న అన్ని ఏరియాలలో కార్మికులు, అధికారులు ఒకే వేదికపై క్రీడల ద్వారా కలిసేలా చేయడం, ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, విభాగాల మధ్య సమైక్యత బలోపేతం చేయడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు వెల్లడించారు. ప్రతి ఏరియాలోనూ స్థానిక స్థాయిలో పోటీలు జరగగా, తుది అర్హత సాధించిన జట్లు ప్రాంతీయ స్థాయి, ఆపై సంస్థ స్థాయి క్రీడల్లో పోటీ పడతాయని వివరించారు. ఈ క్రీడలు సింగరేణి ఆత్మను ప్రతిబింబించే పండుగలా కొనసాగుతాయని యాజమాన్యం ప్రకటించింది.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ అశోక్

**కొత్తగూడెం, (ప్రజాజ్యోతి ):** డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ గురువారం జిల్లా సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పీగా భాధ్యతలు స్వీకరించరు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.



# గోగుబాకలో వైద్య శిబిరం

**చర్ల, సెప్టెంబర్ 11:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గోగుబాక గ్రామంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో జ్వరం తో బాధపడుతున్న ఇద్దరికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చెయ్యడం జరిగింది పరీక్షల్లో వారికి మలేరియా లేదు అని రావటం తో వారికి మాములు జ్వరంగా నిర్ధారించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది అలాగే యెన్ సి డి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ జ్వరాలు వచ్చిన వెంటనే అశ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి కి రావాలి అని పి హెచ్ సి లో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది. గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే చేయించడం జరిగింది.డ్రై డే కార్యక్రమాలు చెయ్యడం జరిగింది వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలనిఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య నయన మెడికల్ ఆఫీసర్, బాబురావు హెచ్ ఈ ఓ, పార్వతి ఎమ్ హెల్ హెచ్ పి, సమ్మక్క, శ్రీలక్ష్మి ,ఏ ఎన్ ఎమ్ లు, వేణు హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలుతదితరులు పాల్గోనడం జరిగింది.



## ఆది కర్మ యోగి అభియాన్ శిక్షణ కార్యక్రమం పూర్తి

- రెండు రోజులు శిక్షణ.



**జూలూరుపాడు, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** జూలూరుపాడు మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆది కర్మ యోగి అభియాన్ శిక్షణ కార్యక్రమం ముగింపు జరిగింది ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి మాట్లాడుతూ శిక్షణ పొందిన వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు. ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు సాంకేతిక తోడుతో అందించాలని. గ్రామంలో ఉన్న ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు కార్యక్రమంలో వెలుగు ఇందిరా క్రాంతి పదం కోఆర్డినేటర్ రామారావు విద్యాశాఖ నుంచి హెడ్మాస్టర్లు మీరా సాహెబ్. ఉపాధ్యాయులు . ఐసిడిఎస్ సూపర్వైజర్, ఉపాధి హామీ పథకం కు సంబంధించిన కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కీలక చర్యలు

- ఆది కర్మయోగి అభియాన్‌లో భాగంగా శిక్షణా కార్యక్రమాల పర్యవేక్షణకు ఐటీడీఏ చొరవ





**భద్రాచలం, 11 సెప్టెంబర్ ,ప్రజాజ్యోతి :** గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు దోహదపడేలా ఆది కర్మయోగి అభియాన్ లో భాగంగా బ్లాక్ స్థాయి మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఐటీడీఏ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ డి ఎం టి, బి ఎం టి, స్పెషల్ అధికారులకు సంబంధిత ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలంటూ ఆదేశాలు జారీ చేశారు.**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా** సమీక్షగురువారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు, ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి, మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లు, నోడల్ అధికారులు, మరియు సంబంధిత మండల అధికారులతో పలు అంశాలపై చర్చ జరిపారు.

**130 గ్రామాల్లో జనాభా స్పందనపై వివరాలు**..ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద పదకొండు తేదీలలో 130 గిరిజన గ్రామాలలో నిర్వహించిన గ్రామాల వారీగా కార్యక్రమాలపై ప్రజల స్పందన, కార్యక్రమాల విధానం వంటి అంశాలపై పూర్తి నివేదికలు తయారు చేయాలని పీవో బి. రాహుల్ అధికారులను ఆదేశించారు.

**శిక్షణల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం..** గ్రామస్థాయిలో శిక్షణలు అందించిన బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులు, గ్రామస్థాయి ప్రజలకు స్వయంగా మాట్లాడే అవకాశం, వారి సమస్యలు గ్రామ సభలో తెలియజేసే విధంగా ప్రత్యేక అవగాహన కల్పించాలనీ పీవో సూచించారు. ప్రజలు తమ సమస్యలపై స్వచ్ఛందంగా చర్చించే వాతావరణాన్ని కల్పించాలన్నారు.

**యువతను మోటివేట్ చేయాలి..** ప్రతి గ్రామానికి నియమించబడిన స్పెషల్ ఆఫీసర్లు, గ్రామంలోని గిరిజన కుటుంబాల సమస్యలను గుర్తించి, వాటిని గ్రామ సభలలో ప్రతినిధీకరించేందుకు గ్రామ యువతను ఉత్తేజపరచాలని సూచించారు. ప్రత్యేక దృష్టితో గ్రామాల్లో తిరిగి సమస్యలపై అవగాహన కల్పించే విధంగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**పలువురు అధికారులు పాల్గొన్న సమావేశం..** ఈ సమావేశంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, జూనియర్ డెవలప్మెంట్ మేనేజర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాయం





**పినపాక, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం, ఏడుళ్ళ బయ్యారం గ్రామం పంచాయితీ సమీక్ష సమావేశంలో హాజరైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సమీక్ష సమావేశంలో తాను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు జరిగినటువంటి పంట రుణ మాఫీ మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు రుణమాఫీ ల గురించి పూర్తిగా స్థానిక అధికారులను విచారించి, అవి అందరికీ అందుతున్నాయా లేదే అనేదానిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైతులకు పంట రుణమాఫీ కింద 1800 మందికి 1770 మంది పట్టాదారులు 500 మంది పోడు పట్టాదారులు 430 మంది ఉండగా వీరిలో 27 మందికి ఒక కోటి 25 లక్షల రూపాయలు లభించిందని 2003 మందికి 75 లక్షల 65 వేల రూపాయలు రుణ మాఫీ ఇచ్చామని రైతు భరోసా 1175 మందికి ఒక కోటి 43 లక్షల రూపాయలు అందించామని గృహజ్యోతి పథకం కింద 1358 మంది వినియోగదారులకు 12 లక్షల 90 వేల ఒక వంద రూపాయలు చెల్లించాలని అలాగే మహిళలకు సహాయం సహాయక సంఘం గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించామని అలాగే మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా మండలంలో ఒక ఆర్టీసీ బస్సు మంజూరు చేశామని బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని 85 గ్రూపులకు గాను 55 సంఘాలకు 9 లక్షల 66 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇచ్చామని 500 మందికి కిరాణా పశువుల పెంపకం చికెన్ షాప్ లో బట్టల షాపులు ఇతర రుణాలు ఇచ్చామని వెల్లడించారు. ఆర్డబ్ల్యూఎస్ కింద 65 లక్షల రూపాయలు కింద మంజూరు అయినట్లు తెలిపారు. ఐటీడీ ద్వారా బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో మూడు రోడ్లు మూడు కోట్ల 96 లక్షల వ్యాయామంతో ఉప్పాక బ్రిడ్జి నుండి పోతిరెడ్డిపల్లి గ్రామం వరకు,, పోతిరెడ్డిపల్లి నుండి కిందికింపు వరకు, మూడు రోడ్లను అమలుపరిచినట్లు తెలియపరిచారు. కళ్యాణ లక్ష్మి కింద 52 మంది గాను 52 లక్షల 63 వేల 20 రూపాయలు అందించామని అలాగే పంచాయతీలో 243 రేషన్ కార్డులు కొత్తవి మంజూరు చేసినట్లు యాడింగ్ కార్డులు 294 మందిని యాడ్ చేసినట్లు మొత్తం ఒక వెయ్యి 14 మందికి రేషన్ కార్డులు మంజూరట్లు తెలిపారు ఈ బయ్యారం గ్రామపంచాయతీలో 71 ఇల్లు మంజూరు చేసినట్లు 63 మొదటి విడతలో స్పెషల్ కోటాలో 8 మొత్తం 71 ఇండ్లు మూడు కోట్ల 55 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ఐటిడిఏ కీలక అడుగు





**భద్రాచలం ,11 సెప్టెంబరు ,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వినూత్న కార్యక్రమం చేపట్టారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆయా విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖకు చెందిన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలలో అవసరమైన వైద్య పరికరాలతో కూడిన మెడికల్ కిట్లు ఏర్పాటు చేయించారు.ఈ కిట్ల ద్వారా విద్యార్థులు చిన్నపాటి అనారోగ్య సమస్యల నుండి బయటపడే అవకాశం లభించింది. ముందుగా విద్యార్థులకు జ్వరాలు, తలనొప్పులు, వాంతులు వంటి సమస్యలు వచ్చినప్పుడు వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రాథమిక వైద్య సదుపాయాలు విద్యా సంస్థలకే చేరువ కావడంతో పిల్లలకు తక్షణ వైద్యం అందించగలుగుతున్నారు.ఈ కిట్లను మొత్తం వంద పదిహేను విద్యాసంస్థలకు పంపిణీ చేయడం జరిగింది. అందులో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, మాధ్యమిక మరియు ప్రాథమిక స్థాయి హాస్టల్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమానికి దాదాపు పద మూడు లక్షల రూపాయల వ్యయం చేశారు. ప్రతి విద్యా సంస్థకు అవసరమైన విధంగా ఎత్తు కొలిచే యంత్రం, బరువు కొలిచే యంత్రం, ఉష్ణోగ్రత కొలిచే పరికరం, రక్తపోటు కొలిచే పరికరం, వైద్య దర్పణం, తొడుకులు, కాంతి పరికరం, వైద్య వస్తువులు ఉంచే పెట్టెలు వంటివి పంపిణీ చేశారు.ఈ మెడికల్ కిట్లు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న సహాయక నర్సులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. వారంతా పిల్లలకు తక్షణ చికిత్సను అందించగలుగుతున్నారు. గతంలో చిన్న చిన్న అనారోగ్యానికి పిల్లలను దూరంలోని ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు అవసరమైన అన్ని పరికరాలు వారి వద్దే ఉండటంతో ప్రాథమిక వైద్యం తక్షణమే అందుతోంది.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ చర్యను అభినందిస్తున్నారు. వారి మాటల్లో చెప్పాలంటే, మా పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చూసి మాకు ధైర్యం కలిగింది అంటున్నారు. భద్రాచలం ప్రాంతానికి ఇటువంటి అధికారులు దొరకడం గిరిజన సమాజానికి ఒక ఆశావహ పరిణామం అంటున్నారు.ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు మంచి విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా అవసరమని, అందుకే ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. మొత్తం ఇరవై ఎనిమిది వేల మంది విద్యార్థులు ఈ సదుపాయాల ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన చెప్పారు. ప్రతి విద్యా సంస్థలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.ఈ విధంగా చిన్న వ్యయంతో పెద్ద మార్పు తీసుకొచ్చే ఈ చర్య గిరిజన విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి బాటలు వేసినట్టైంది. పాఠశాల స్థాయిలోనే వైద్యం అందుబాటులోకి రావడం ఎంతో శుభ పరిణామం.

## భద్రాచలం శ్రీరామాలయాన్ని దర్శించుకున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్

**భద్రాచలం, సెప్టెంబరు 11,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్ గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు సంప్రదాయబద్ధంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆలయంలో ధ్వజస్తంభం వద్ద మరియు గర్భగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం అందించారు. అనంతరం శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఉప ఆలయాలైన లక్ష్మీ తాయారు మరియు అభయాంజనేయస్వామి ఆలయాల్లో కూడా పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యత గురించి అర్చకులు ఆయనకు వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) దామోదర రావు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



# భద్రాచలం దేవస్థానంలో పదోన్నతి కోసం లంచం ప్రయత్నం

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అవినీతి వ్యవహారం
- భక్తుల్లో ఆవేదన



**భద్రాచలం, 11 సెప్టెంబర్ , ప్రజాజ్యోతి :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఒక అధికారి పదోన్నతి కోసం లంచం ఇవ్వాలని చేసిన ప్రయత్నం తాజాగా వెలుగులోకి వచ్చింది. మూడునెలల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా బయటపడడం ఇప్పుడు సంచలనంగా మారింది.

### ఘటన ఎలా బయటపడింది

దేవస్థానంలో పనిచేస్తున్న ఒక అధికారి తన పదోన్నతికి మద్దతు కోసం దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగిని సంప్రదించి, లంచం ఇవ్వడానికి ప్రయత్నించినట్టు సమాచారం. ఫోన్ ద్వారా చెల్లింపులు జరిపినట్లు తెలుస్తోంది. అయితే, ఆ ఉద్యోగి లంచాన్ని తిరస్కరించి, చెల్లించిన మొత్తాన్ని తిరిగి పంపించి, ఈ విషయం పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు.

### విచారణ పురోగతిలో ప్రశ్నార్థకత

ఫిర్యాదు అనంతరం సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ఉప కమిషనర్ అప్పట్లోనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అప్పటి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దర్యాప్తును ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ప్రస్తుతం భద్రాచలం దేవస్థానానికి ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న దామోదర్ రావు మాట్లాడుతూ

"విచారణకు సంబంధించిన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించాం. లంచం వ్యవహారంలో ప్రమేయం ఉన్నట్టు రుజువైతే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టంచేశారు.

### అదే అధికారి... ప్రశంసా పత్రం తీసుకున్న ఘటనపై ఆశ్చర్యం

ఈ సంఘటనకు సంబంధించి విచారణ ముమ్మరంగా జరుగుతుండగానే, సంబంధిత అధికారి ఇటీవల ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందుకోవడం పలు అనుమానాలకు దారితీసింది. విచారణ పూర్తికాకముందే ఈ విధంగా ప్రశంసించడం వెనుక ఏ కారణం దాగుందో తెలియదని దేవస్థానం ఉద్యోగులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రతిపక్షాల విమర్శలు ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో స్పందించాయి.

"భక్తుల విశ్వాసానికి ప్రతిరూపమైన భద్రాచలం దేవస్థానంలో అవినీతి చోటుచేసుకోవడం దురదృష్టకరం. ఫిర్యాదు చేసిన మూడు నెలలుగా చర్యలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం" అని విమర్శించాయి.

### భక్తుల ఆవేదన

దేవస్థానంలోని అధికారులే లంచం కోసమే ప్రవర్తిస్తే, దేవాలయ పవిత్రత ఎలా కాపాడబడుతుందో అర్థంకావడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇలాంటివి ఆలస్యంగా వెలుగులోకి రావడం, విచారణలో గాపుకాపుగా వ్యవహరించడం భక్తుల విశ్వాసాన్ని తుంచేస్తోంది. కొత్త ఈవో నేతృత్వంలో అసలైన దోషులు బయట పడతారా? కఠిన చర్యలు తీసుకుంటారా?" అన్న ప్రశ్నలు ఇప్పుడు భక్తుల్లో కలకలం రేపుతున్నాయి.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడూ మొక్కలు నాటాలి

- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాచలం, సెప్టెంబరు 11,ప్రజాజ్యోతి :** ప్రతి ఒక్క పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించే అలవాటు ఏర్పరుచుకోవాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. మొక్కలు నాటే చర్య మాత్రమే కాకుండా, వాటి సంరక్షణ ద్వారా నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.గురువారం భద్రాచలం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్‌లో "గ్రీన్ భద్రాద్రి" సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిశుమందిర్ ఆవరణలో మొక్కలు నాటారు.ఏఎస్పీ మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటడం, బహుమతిగా మొక్కలను ఇచ్చే సంస్కృతి ఏర్పడాలని సూచించారు. "గ్రీన్ భద్రాద్రి" సంస్థ ప్రతీ మొక్కను బాధ్యతగా సంరక్షిస్తున్న విధానాన్ని ఆయన ప్రశంసించారు. తాము పర్యావరణ పరిరక్షణకు ఎల్లప్పుడూ తోడ్పాటునిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ట్రస్టు అధ్యక్షులు యోగి సూర్యనారాయణ, గౌరవ సలహాదారు పాకాల దుర్గాప్రసాద్, అధ్యక్షురాలు చిట్టి లలిత, పూర్వ అధ్యక్షుడు కామిశెట్టి కృష్ణార్జున రావు, జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. అలాగే శిశుమందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు కూడా భాగస్వాములయ్యారు.

## పెద్దమ్మతల్లికి ఘన సువర్ణ పుష్పార్చన





**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:** మండలం పరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేర కు అమ్మవారికి 108 సువర్ణ పుష్పముల తో వైభవ సువర్ణ పుష్పార్చన నిర్వహించబడింది.ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం,నివేదన వంటి ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదం స్వీకరించారు.

**శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం.**
**ఉత్సవాల విస్తృత ప్రచారం కోసం బహుళ ప్రచార రథం ప్రారంభం**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు 22.సెప్టెంబర్ 2025 నుండి 02.అక్టోబర్.2025 వరకు వైభవంగా జరుగుతాయి.ఇందులో భాగంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు గురువారం ఉదయం ఆలయ ఆవరణలో ప్రచార రథం ప్రారంభించారు.దీని ద్వారా గ్రామాలు,పట్టణాలలో వాల్ పోస్టర్లు అంటించడం, కరపత్రాలు పంపిణీ చేయడం, పెద్ద ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆలయం,గోపురం, వసతిగృహాలకు రంగులు, సున్నాలు వేయించడం, లైటింగ్,సౌండ్,త్రాగునీరు, వాడునీరు,పారిశుద్ధ్యం, కరెంటు సరఫరా,సాంస్కృతిక కార్యక్రమాలు,విఐపి ఆహ్వానాలు,శాఖలకు సమాచారం,భద్రతా ఏర్పాట్లు, రహదారి విస్తరణ,వాహన పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### ఈ నెల ఆలయంలో టెండర్లు-బహిరంగ వేలం

దేవస్థానము (పెద్దమ్మగుడి)లో 15 సెప్టెంబర్.2025 సోమవారం ఉదయం 11.00 గంటలకు దేవస్థానానికి చెందిన షాపులు, చీరల ప్రోగు లైసెన్సులు, పూలు, పూలదండలు అమ్మకాల హక్కులు,అలాగే ప్రోగు చీరల అమ్మకం,పాత షాపు నంబర్-1లోని బల్లలు, బొమ్మలు,ఇతర వస్తువుల అమ్మకాల కోసం సీల్డ్ టెండర్లు-బహిరంగ వేలం నిర్వహించబడుతుంది.

## మతోన్మాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి

- ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ ఏచూరి
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి)** దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వేగంగా విస్తరిస్తున్న కార్పొరేట్ రంగానికి వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించడమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక చంద్రరావు భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వర్గ పోరాటాలను కొనసాగించడం ద్వారా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని తద్వారా ఒంటెద్దు పోకడలకు పోతున్న బిజెపిని గత పార్లమెంటు ఎన్నికల్లో కొంత మేరకు నివారించగలిగామని మచ్చ గుర్తు చేశారు. గత రెండు నెలల నుంచి పార్టీ తీసుకున్న మాసలైన్ కార్యక్రమంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళగలిగామని మాస్ లైన్ లో వచ్చిన సమస్యలపై వార్డు కమిటీల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి విజయాలు సాధించడం అభినందనీయమన్నారు.

- ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ చూరి
- రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

ప్రపంచం గర్వించదగ్గ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అటువంటి మహానాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సీతారాం ఏచూరి తనకున్న అపారమైన అనుభవంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక కమ్యూనిస్టు దేశాలలో పర్యటించారని కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టు దేశాలకు కావలసిన సలహాలు సూచనలు సైతం ఏచూరి అందించారని గుర్తు చేశారు. సీతారామ్ ఏచురి స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మించాలని స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరాయంగా పోరాటాలను కొనసాగించాలని కోరారు. వీర తెలంగాణ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు నేటి నుండి సెప్టెంబర్ 17 వ తారీకు వరకు పార్టీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను వాడవాడల నిర్వహించాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ బండారు శరత్ బాబు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకరికంటి నాగరాజు, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కుంజాశ్రీను, అజయ్ కుమార్, కనక శ్రీ పాల్గొన్నారు..

## కిన్నెరసాని నది పరివాహక ప్రజలకు వరద హెచ్చరిక

**పాల్వంచ(రూరల్),11, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యం లో, గురువారం 11,సెప్టెంబర్ 2025 కిన్నెరసాని ప్రాజెక్టు అధికారులు డ్యాం 2 గేట్లు ఎత్తి వరదనీటిని కిన్నెరసాని నదిలోకి విడుదల చేసే అవకాశం ఉందని వెల్లడించారు.ప్రస్తుతం కిన్నెరసాని రిజర్వాయర్ నీటిమట్టం 403.70 అడుగులుగా నమోదైంది.కిన్నెరసాని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం గాఉండాలని, అనవసరంగా నది వైపు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు.

